జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, మే 14, 2024 పేజీలు : 4

## జగిత్యాలలో పోలింగ్...
# @ 69.87 శాతం



- జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- ఓటు కోసం బారులు తీరిన ప్రజలు
- జిల్లాలో పోలీసుల భారీ బందోబస్తు

జగిత్యాల ప్రతినిధి / మెట్ పల్లి, మే 13 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 69.87 శాతం పోలింగ్ నమోదయినట్లు అధికారులు ప్రకటించారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీసు అధికారులు తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 2,45,249 ఓట్లకు గాను 70.07 శాతం పోలింగ్ నమోదు అయ్యిందని అధికారులు తెలిపారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 2,36,675 ఓట్లకు మిగతా 2లో..

## సామాన్యుడిలా
# క్యూ లైన్‌లో

లైన్ లో నిల్చొని ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –13: లోక్ సభ పోలింగ్ సందర్భంగా పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ సామాన్యుడిలా క్యూ లైన్ లో నిలబడి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లో రంగంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సంఖ్య 79 లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మిగతా 2లో..



# జోరుగా అక్రమ ఇసుక దందా

- రాయికల్ మండలంలో వీడీసీ అనధికార టెండర్లు
- వాగుల నుంచి తరలి వెళుతున్న అక్రమ ఇసుక
- మండలంలో మామూళ్ల మత్తులో అధికారులు

రాయికల్, మే 13 (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ పల్లెల్లో అక్రమ ఇసుక రవాణా దందా ఆగడం లేదు. ఎన్ని నిబంధనలు అమలు చేస్తున్నప్పటికీ ఇసుక అక్రమ వ్యాపారులు తమ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి 'మన ఇసుక' అనే యాప్ ను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. దీని ద్వారానే ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికే ఇసుక అందించాలని అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేసింది. అయినప్పటికీ రాయికల్ మండల అధికారులు అవేం తమకు పట్టవన్నట్లు ప్రవర్తిస్తూ ఇటు అధికారులు, అటు అక్రమ ఇసుక వ్యాపారులు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు స్థానిక అధికారుల సంపూర్ణ సహకారం ఉండడంతో రాయికల్ అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోంది.

**గోదావరి పరివాహక ప్రాంతాల నుండి**

రాయికల్ మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలైన కొత్తపేట, మూటపెల్లి, ఇటిక్యాల గ్రామాల నుండి ఈ ఇసుక అక్రమ జోరుగా సాగుతోంది. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు అసలు తమకు ఏమి పట్టనట్లే వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అక్రమ ఇసుక వ్యాపారానికి ఎవరూ కూడా అడ్డు పడకుండా అధికారులకు ఇసుక వ్యాపారాలు భారీగా ముడుపులు ముట్టజెప్పుతున్నట్లు తెలుస్తోంది. కొందరు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల ఓనర్లతోని కుమ్మక్కై రాత్రి వేళలో మిగతా 2లో..

## నిర్భయంగా తమ ఓటు హక్కును
# వినియోగించుకోవాలి

- జగిత్యాల జిల్లా ఎస్పి సంప్రీత్ సింగ్
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



మెట్ పల్లి ప్రతినిధి,మే 13 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలువాడల్లోని పోలింగ్ కేంద్రాలతో పాటు వెల్లులలోని ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రాలను,సోమవారం మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు మిగతా 2లో..



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ

ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ నిర్వహణ

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే 13: రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్(ఐజి) రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం మిగతా 2లో..

# ఓటు వేసిన ఎస్పీ దంపతులు



సిరిసిల్ల టౌన్: మే 13(ప్రజాజ్యోతి) కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం సిరిసిల్ల పట్టణంలోని గీతనగర్ జిల్లా ఉన్నత పాఠశాలలో 116 పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. నిజమైన ప్రజాస్వామ్యం కోసం విలువైన ఓటు హక్కును రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

## సామాన్యుడిలా క్యూ లైన్‌లో

మొదటిపేజీ తరువాయి..

లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగాజరుగుతుందని, రంగంపల్లి పోలింగ్ కేంద్రంలో ఉన్న తన ఓటు హక్కును తాను బాధ్యతగా వచ్చి వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని , ప్రజలు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐ.డి. కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. మనం వేసే ఓటే మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికలో మనమంతా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్క ఓటరు ఓటు వేయాలని ప్రజాస్వామ్యాన్ని సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## రుద్రంగిలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



రుద్రంగి మే 13 ప్రజా జ్యోతి: రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.రుద్రంగి మండల కేంద్రంలో 7 పోలింగ్ కేంద్రాల ఉండగా మొత్తం 8466 ఓట్లు ఉండగా 5884 ఓట్లు పోలేనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మొత్తం మీద మండల కేంద్రంలో 69.50 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి శాంతయ్య తెలిపారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్**

ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తన స్వగ్రామమైన రుద్రంగిలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు..వారు మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రజలకు అవసరాన్ని మించి ఇచ్చే పార్టీకి మద్దతు తెలపడం, ఆయా పార్టీలను ప్రభుత్వాలుగా ఏర్పరుచుకోవడం, సంక్షేమాన్ని ఆయా ప్రభుత్వాలు ద్వారా తీర్చుకోవడాన్ని ఎన్నికల ద్వారా ఓటర్లు వినియోగించుకోవడం జరుగుతుంది అన్నారు.

**మొరాయించిన ఈవీఎం**

మండల కేంద్రంలోని 93వ పోలింగ్ కేంద్రంలోని ఈవీఎంలు మొరాయించడంతో అరగంట పోలింగ్ నిలిచిపోయింది.. దీంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.. అధికారులు ఈవీఎంను సరి చేయడంతో తిరిగి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది.

**ఆలస్యంగా వచ్చిన ఓటర్లు అనుమతించని అధికారులు**

పోలింగ్ సమయం ముగిశాక ఇద్దరు ఓటర్లు తమ ఓటు ఓటు వేయడానికి రాగ అధికారులు సమయమైపోయిందని తిరిగి వెనక్కి పంపించారు.. దీంతో ఓటర్లు నిరాశగా వెనుతిరిగారు. పోలింగ్ కేంద్రాలను ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షించగా ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.మండలంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

## ఓటు హక్కు వినియోగించుకున్న పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులు



జమ్మికుంట, మే13( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం హుజురాబాద్ నియోజకవర్గం లోని సొంత గ్రామం వీణవంక లోని ప్రభుత్వ పాఠశాలలో తమ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి, తల్లిదండ్రులు సాయినాథరెడ్డి,శైలజ సోదరుడు కార్తీక్ రెడ్డి ,సంతోషిని దంపతులు ఓటు వేశారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు... జూన్4 న ఎన్నికల ఫలితాలలో కరీంనగర్ ఎంపీ గా బోయినపల్లి వినోద్ కుమార్ భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు..

# జోరుగా అక్రమ ఇసుక దందా

మొదటిపేజీ తరువాయి..

వందల ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ వ్యాపారాలు భారీగా డబ్బులు దండుకుంటున్నారు. ఇసుక వ్యాపారాన్ని అడ్డుకోవాల్సిన అధికారులే మామూళ్ల మత్తుల పడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**రాయికల్ మండలంలో వీడీసీ అనధికార టెండర్లు**

గ్రామాల్లో అభివృద్ధి పేరిట గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ)ల ఆధ్వర్యంలో జోరుగా అక్రమ వ్యాపారాలకు అనధికార టెండర్లు నిర్వహిస్తూనే ఉన్నారు. అక్రమ వేలం పాటలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు ప్రభుత్వం సూచించినప్పటికీ ఎక్కడ కూడా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవడం లేదు. అంతేకాకుండా అక్రమ టెండర్లను కొంతమంది స్థానిక అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు మండలంలో జోరుగా చర్చ జరుగుతోంది. వాగుల నుండి ఇసుకను తవ్వుకోవడం, ఇసుక డంపులను వేలం వేయడంలో వీడీసీ కీలక పాత్ర పోషిస్తుండడం గమనార్హం.

**మండల పరిధి దాటి ఇసుక అక్రమ రవాణా**

రాయికల్ మండలంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు చెప్పేవారు లేకపోవడంతో ఈ వ్యాపారం అక్రమ వ్యాపారులకు కాసులు తెచ్చిపెడుతోంది. రాయికల్ మండలం లోనే కాకుండా జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల, మల్లాపూర్ ప్రాంతాలకు సైతం ఇక్కడి నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రస్తుతం ఇసుకకు డిమాండ్ పెరగడంతో రోజుకు వందల సంఖ్యలో ట్రాక్టర్ ట్రిప్పుల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారులు సైతం తమకు ఎలాంటి సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తుండడం శోచనీయం.

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

మండలంలో అక్రమంగా ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రధానంగా ఇసుక వ్యాపారులు అక్రమంగా ఇసుకను మండల సరిహద్దుల మీదుగా దాటిస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. వాహనాల తనిఖీ చేపట్టి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సి ఉంది. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు మరింత దృష్టి సారించి అక్రమ ఇసుకను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

మండలంలో అక్రమంగా ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రధానంగా ఇసుక వ్యాపారులు అక్రమంగా ఇసుకను మండల సరిహద్దుల మీదుగా దాటిస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. వాహనాల తనిఖీ చేపట్టి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సి ఉంది. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు మరింత దృష్టి సారించి అక్రమ ఇసుకను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ

మొదటిపేజీ తరువాయి..

లోని మంథని లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగుండం నియోజకవర్గం గోదావరిఖని లోని సింగరేణి ట్రైనింగ్ సెంటర్ (విటీసీ), పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గం లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పంగిడి సోమారం లోని స్కూల్, చెన్నూర్ పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ స్కూల్, బెల్లంపల్లి నియోజకవర్గం లోని బెల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియా లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, రామన్ పల్లి వద్ద ఉన్న అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలింగ్ అనేది ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయి. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలు అందరు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ పోలీస్ వారికీ సహకరించడం జరుగుతుంది. ప్రజలు అందరు వచ్చి తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలి పోలీస్ సిబ్బంది వారికి భద్రత కల్పిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది అని సీపీ గారు తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలోసెల్ ఫోన్ సిగ్నల్ లేని ప్రాంతాలలో సాటిలైట్ ఫోన్ లను ఉపయోగించడం జరుగుతుంది, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో, ఫెర్రి పాయింట్స్ వద్ద, పోలింగ్ బూత్ ప్రాంతాలలో డ్రోన్ కెమెరా తో నిరంతర పర్యవేక్షణ, నిఘా కొనసాగుతుందని, స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ పార్టీ లతో ఏరియా డామినేషన్, కూబింగ్ లు నిర్వహించడం జరుగుతుంది అని సీపీ తెలిపారు. సిపి గారి వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు గోదావరిఖని ఏసీపీ రమేష్ , జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సీఐ కృష్ణ, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, చెన్నూర్ టౌన్ సీఐ రవీందర్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, రూరల్ సీఐ అఫ్జాలొద్దీన్ ,ఎస్ఐ లు పాల్గొన్నారు.

## కోరుట్లలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



కోరుట్ల మే 13 ప్రజా జ్యోతి: కోరుట్ల పట్టణంలో మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిస్తాయి. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు ఓటింగ్ కొరకు రావడం సాధారణంగా ప్రారంభమైన హోలీ సాయంత్రం వరకు కొనసాగింది. సాయంత్రం ఐదు గంటల వరకు 70.07 శాతం పోలింగ్ నమోదయింది. పట్టణ మరియు మండలంలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకున్నారు. కోరుట్ల నియోజకవర్గ ఇన్ చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణంలో ఓటు వినియోగించుకున్నారు. అదే విధంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కూడా వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి, టిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో కలిసి ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు. ఉదయం నుండే వాతావరణం కొద్దిగా చల్లబడడంతో ఓటర్లు సాయంత్రం వరకు ఓటు హక్కును వినియోగించుకున్నారు. నూతనంగా ఓటు హక్కు లభించిన యువతీ యువకులు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. సందర్భంగా పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున భద్రతా చర్యలు చేపట్టారు. కేంద్ర ఎన్నికల పరిశీలకులు సైతం ఓటింగ్ సరళిని పరిశీలించారు. మొత్తం మీద పార్లమెంట్ ఎన్నికలు కోరుట్ల పట్టణ మరియు మండలంలో ప్రశాంతంగ ముగిసినాయి.

## ఎన్నికల కోడ్ తో 48గంటలు అల్లాడిపోయిన మందుబాబులు

**జమ్మికుంట, మే13 ( ప్రజా జ్యోతి): లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈసీ మే 11 సాయంత్రం 6 గంటల నుంచి మే 13వ తేదీ 6గంటల వరకు వైన్ షాపులు మూసి వేయగా మందు బాబులు 48 గంటల పాటు అతలాకుతలం అయ్యారు.. మే 13న ఎన్నికలు సాయంత్రం 6గంటలకు పూర్తి కాగానే వైన్ షాపుల ముందు 20ముందే వచ్చి బారులు తీరారు.. వైన్స్ షాప్ షట్టర్ తీసేటప్పటికీ ఒకేసారిగా షాపు ముందుకి వచ్చి తోపులాటగా జరిగింది.....48 గంటల డ్రై డే నేపథ్యంలో మందు బాబులు అల్లాడి పోయారు...మళ్ళీ లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ రోజు జూన్ 4న కూడా వైన్ షాపులు మూతపడనున్నాయి.**

## జగిత్యాలలో పోలింగ్... @ 69.87 శాతం

మొదటిపేజీ తరువాయి..

గాను 68.55 శాతం పోలింగ్ నమోదు అయింది. అలాగే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో 2,30,786 ఓట్లకు గాను పోలింగ్ నమోదైనట్లు ప్రకటించారు. ఎన్నికల కమిషన్ ఈసారి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. వేసవి కాలం దృష్ట్యా ఓటర్లు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకుకోగా మధ్యాహ్నం ఎండకు పోలింగ్ కేంద్రాలు ఓటర్లు రాకపోవడంతో బోసిపోయాయి. తిరిగి 4 గంటల నుండి 6 గంటల వరకు ఓటర్లు పెద్ద ఎత్తున ఓట్లు వేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ, డిఎస్పీలు పోలింగ్ కేంద్రాలు పరిశీలించి ఓటింగ్ సరళిని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా ఎన్నికల సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు.

## నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



మొదటిపేజీ తరువాయి..

పర్యవేక్షణ చేయాలని పోలీసులకు ఆయన సూచించారు.లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగుతుందని ఎస్పీ సంప్రీత్ సింగ్ తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ప్రజలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా,నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి ఎస్పీ భద్రత పరమైన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్లకు సంబంధించిన ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



### ఓటుహక్కు వినియోగించుకున్న
## ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ మే 13 (ప్రజా జ్యోతి) పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వారి కుటుంబ సభ్యులతో కలిసి, సోమవారం ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని ఓటు హక్కు కలిగివున్న ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును సకాలంలో వెళ్లి, వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు ప్రజాస్వామ్యంలో ఓటు ఒక హక్కే కాదు ఆయుధం కూడా ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు తోపాటు పలువురు పాల్గొన్నారు

## మోడల్ పోలింగ్ స్టేషన్ సందర్శన



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 13: పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం 023-రామగుండము అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని మోడల్ పోలింగ్ స్టేషన్ (టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్, జనగాం-మోడల్ మేనేజ్డ్ పోలీస్ స్టేషన్) ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ సందర్శించి, ఓటరు లిస్ట్ వివరాలు, మౌళిక వసతులు ఏర్పాటు గురించి సంబంధిత బి.ఎల్. ఓ లు, ఆశా వర్కర్ లను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇట్టి సందర్శనలో రామగుండం సిడిపిఓ తదితరులు హాజరైనారు.

### కుటుంబ సమేతంగా
## ఓటు వేసిన బిజెపి మండల అధ్యక్షుడు



ముస్తాబాద్ మే 13 (ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు మెర్గు అంజా గౌడ్ నామాపూర్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో గల ఎన్నికల సెంటర్లో కుటుంబ సమేతంగా ఓటు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.జరుగుతున్న లోకసభ ఎన్నికల ఫలితాలలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బండి సంజయ్ భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ఇరువర్గాల మధ్య ఘర్షణ

కథలాపూర్, మే 13(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో బిఆర్ఎస్, బిజెపి వర్గాల మధ్య మధ్యాహ్న సమయంలో ఘర్షణ చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఇరువర్గాలకు చెందిన నాయకులు ఓటర్లకు చేరవేస్తుండగా జరిగిన వాగ్వాదంలో ఇరువర్గాలకు చెందిన నాయకులు దాడులకు పాల్పడినట్లు తెలిపారు. దాడిలో బిజేపి పార్టీకి చెందిన యువకుడికి తీవ్ర గాయం అవ్వడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి, గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాడులకు పాల్పడిన వారిపై పోలీసులు కేసు నమోదు చేస్తామని తెలిపారు. సంఘటనపై బిజేపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ఫోన్లో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఘటన విషయం తెలుసుకున్న బిజేపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ చింతకుంట గ్రామానికి చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామన్నారు.

# ఓటు వేయుటకు వచ్చిన దంపతులకు కారు ప్రమాదం

**తనుగుల గ్రామంలో చెట్టును ఢీ కొట్టిన కారు**
**క్షతగాత్రులను హాస్పటల్ కి చేర్చిన వొడితల ప్రణవ్**

జమ్మికుంట, మే13( ప్రజా జ్యోతి): పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించడానికి సొంత ఊరు వెళ్తున్న దంపతులకు కారు ప్రమాదం సంభవించిన సంఘటన జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో చోటు చేసుకోగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వారిని దగ్గర ఉండి క్షతగాత్రులను ఆపద్బాంధవుని వలె 108 వాహనంలో ఎక్కించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు..సంఘటన వివరాలు వరంగల్ నుండి కాల్వశ్రీరాంపూర్ మండలం బేగంపేట గ్రామానికి ఓటు వేయడానికి వెళ్తున్న రమ - శ్రీనివాస్ దంపతులు తనుగుల గ్రామంలో ములమలుపు దగ్గర చెట్టుని కారు ఢీ కొనిగా ప్రమాదం సంభవించింది..కారు లో దంపతుల తో పాటు చిన్న పాప కూడా ఉంది.. అదే సమయంలో వావిలాల నుండి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తనుగుల గ్రామంలో ప్రమాదం జరిగిన సంఘటన చూసి వెంటనే తన కార్యకర్తలతో కలిసి ప్రమాదం లో గాయపడిన వారికి వెంటనే సహాయక చర్యలు చేపట్టారు...వైద్యం కోసం108 అంబులెన్స్ కి కాల్ చేసి వాహనాన్ని రపించి దగ్గరుండి ఆ దంపతులను మెరుగైన వైద్యం కోసం వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. వెంటనే సహాయ చర్యలు చేపట్టిన వొడితల ప్రణవ్ ని గమనించిన స్థానిక ప్రజలు అభినందించారు.





### కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ ప్రక్రియను
# పరిశీలించిన పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రావీష్ గుప్తా

**సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ఫిర్యాదులను**
**తనిఖీ చేసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -13: లోక్ సభ పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా సందర్శించి వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ ప్రక్రియను పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి జరుగుతున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ పర్యవేక్షణలో భాగంగా పెద్దపల్లి జిల్లా పరిధిలో 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 131 పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలు ద్వారా కంట్రోల్ రూమ్ లో మానిటరింగ్ చేస్తున్నామని కంట్రోల్ రూం నోడల్ అధికారి పరిశీలకులకు వివరించారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని అధికారులు సాధారణ పరిశీలకులకు వివరించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలను తెలియజేస్తున్నామని అధికారులు తెలిపారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరాంతర్యా కంట్రోల్ రూమ్ ను సందర్శించి సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సోషల్ మీడియా ఇన్చార్జ్ నరహరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంత వాతావరణంలో పోలింగ్





ముస్తాబాద్ మే 13(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగింది.ప్రజలంతా ఉదయాన్నే పోలింగ్ సమయాని కల్లా చల్లని వాతావరణంలో పోలింగ్ కేంద్రానికి చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు ఎలాంటి అవాంచిత కార్యకలాపాలకు చోటు ఇవ్వకుండా పర్యవేక్షిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూశారు.బిజెపి, కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు నాయకులు తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు కుటుంబ సమేతంగా ఓటు వేసిన అనంతరం తమ పార్టీ అభ్యర్థి గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు.మండలంలోని చీకోడు గ్రామంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం, పోలీస్ అధికారుల సూచనల మేరకు కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు ఓటర్లతో కలసి ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూశారు.

# సేవలకు ఆదర్శం నర్సులు

**టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు**
**హరి ఆశోక్ కుమార్.**
**ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం**

జగిత్యాల ప్రతినిధి మే12 (ప్రజా జ్యోతి) : గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో రోగులను అమ్మలా,సోదరిలా ఆదుకుంటూ ఆరోగ్య వారధులుగా నర్సులు సేవలందిస్తున్నారని టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంలోని నేతాజీ ఒకేషనల్ వృత్తి విద్యా కళాశాలలో నర్సింగ్ శిక్షణ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి నర్సింగ్ సేవా పురస్కారం పొందిన నర్సింగ్ ఆఫీసర్ ప్రమిత ను,నేతాజీ నర్సింగ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొంది ఉద్యోగాలు చేస్తున్న ఆరుగురిని నేతాజీ మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బంది వేతనాలు కొత్త పీ ఆర్.సి.లో 50 శాతం ఫిట్మెంట్ తో స్థిరీకరణ చేయాలని,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లకు గెజిటెడ్ హోదా ఇవ్వాలని,రిస్క్,తదితర భత్యాలు పెంచాలని పీ ఆర్.సి.చైర్మన్ ను కోరామన్నారు.ఈ కార్యక్రమంలో నేతాజీ కాలేజి కరెస్పాండెంట్ సింగం భాస్కర్,టీ బీసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,జిల్లా కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్, నర్సింగ్ విభాగం ప్రిన్సిపాల్ గంగాధర్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, మహిళా జేఏసీ నేతలు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,విద్యార్థి జెఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమాచారి,అధ్యాపకులు శ్రీకాంత్,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న శతాధిక వృద్ధురాలు



కోరుట్ల మే 13 ప్రజాజ్యోతి: మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన ఓ శతాధిక వృద్ధురాలు తన ఓటు హక్కు వినియోగించుకుని నేటి తరానికి స్ఫూర్తి గా నిలిచారు. గ్రామానికి చెందిన హోటల్ గంగమ్మ (108) అనే మహిళ తాజాగా సోమవారం పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేశారు. కాగా గంగమ్మకు ఎనిమిది మంది సంతానం కాదా ప్రస్తుతం మనవలు మనవరాళ్లతో ఉమ్మడి కుటుంబంలో నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.కాగా నేటి యువతకు గంగమ్మ ఆదర్శమని గ్రామ మాజీ సర్పంచ్ అంజయ్య పేర్కొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా



మెట్ పల్లి ప్రతినిధి మే 13 ( ప్రజా జ్యోతి) : మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా సోమవారం ఉదయం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారా మనలను పాలించే పాలకులను మనమే నిర్ణయించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

## మల్యాల మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు



మల్యాల, మే 13 (ప్రజా జ్యోతి) మల్యాల మండల కేంద్రం తో పాటు గ్రామాల్లో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.సుమారు 65 శాతం పైనే ప్రజలు ఓటు హక్కు వినిగించుకున్నారని అంచనా గత అసెంబ్లీ లోకల్ ఎలక్షన్ లతో పోలిస్తే ఎక్కడా కూడా హడావిడి వాతావరణం కనిపించలేదు భానుడి ప్రతాపం లేకపోవడంతో వాతావరణం అనుకూలించడంతో ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినియోగించుకున్నారు.అధికారులు ఓటర్లకు ఇలాంటి ఇబ్బందులు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## వ్యక్తిని ఢీకొన్న ట్రాక్టర్.. తీవ్ర గాయాలు

కథలాపూర్, మే 13(ప్రజాజ్యోతి): ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి కాలు విరిగింది. మండలంలోని తాండ్రియాలకు చెందిన బొమ్మ మొగ్గయ్య లూనా(ద్విచక్రవాహనం)పై సోమవారం మధ్యాహ్నం పని ముగించుకొని ఇంటికి బయలుదేరి వెళుతున్నాడు. ఈక్రమంలో తాండ్రియాల ఊర చెరువు కట్ట వద్ద ఎదురుగా మట్టిలోడ్ తో వేగంగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో లూనాపై నుంచి మొగ్గయ్య కిందపడ్డాడు. దాంతో అతడి కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం కుటుంబికులు పట్టణంలోని ఓ ఆసుపత్రిలో చేర్పించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# విలసాగర్ ఓటర్లను ఆకట్టుకున్న ఆదర్శ పోలింగ్ కేంద్రం

### ఓటు హక్కు వినియోగించుకున్న కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ కుటుంబం

జమ్మికుంట, మే 13 (ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ బూత్ పలువురిని ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ ను అంగరంగ సుందరంగా అలంకరించి ఓటర్లను ఆకర్షించేలా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విలాసాగర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల జమ్మికుంట ఎంపీడీఓ స్పెషల్ ఆఫీసర్ భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ బూతులు పోలింగ్ శాతం పెంచేందుకు ఓటర్లను ఆకర్షిస్తూ రకరకాల రంగవల్లులు బూత్ ప్రాంగణంలో వేశామని అలాగే




ఓటర్లకు సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని అంతేకాకుండా పచ్చని చెట్ల మధ్య కల్యాణ మండపం వలె పోలింగ్ కేంద్రాన్ని అలంకరించడం జరిగిందని ఆయన తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎన్నడు లేని విధంగా ఈసారి విలాసాగర్ గ్రామంలోని ఈ పోలింగ్ బూతులు



కలెక్టర్ ప్రత్యేకంగా ఎంపిక చేసి ఆదర్శ పోలింగ్ బూత్ గా ఏర్పాటు చేయడానికి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. విలాసాగర్ గ్రామంలో 2 బూత్ లలో 1298 ఓట్లు ఉండగా 90 శాతం ఓట్లు నమోదు అయ్యాయని ఇంతవరకు ఇంత శాతం ఓట్లు ఒక పార్లమెంటు ఎన్నికల్లో నమోదు కావడం గొప్ప విషయమని ఆయన తెలిపారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు విలాసాగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన అలంకరణ చూసి ఆనందం వ్యక్తం చేయడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ దంపతులు ఇక్కడ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓటింగ్ లో సీనియర్ సిటీజేన్స్ ముందంజ

### ఓటు హక్కును వినియోగించుకున్న 108 ఏళ్ల గంగమ్మ సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి మే 13 (ప్రజా జ్యోతి) : ఓటింగ్ శాతం పెంపే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా సూచనల ,కల్పించిన సౌకర్యాల మేరకు జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ అత్యధిక శాతం తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.60 ఏళ్ళు నిండి 85 ఏళ్ళ లోపు సీనియర్ సిటీజేన్స్ దాదాపు 90 శాతం తమ ఓటు హక్కు వినియోగించుకోవడం,అలాగే జిల్లాలోని కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో హోటల్ గంగమ్మ(108) అనే శతాధిక



వృద్ధురాలు సోమవారం పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కోవడం అందరికీ ఆదర్శనీయమన్నారు.85 ఏళ్ళు నిండిన వృద్ధులకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇంటి నుంచే ఓటు సౌకర్యం కల్పించిన ఎన్నికల కమిషన్ కు,జిల్లా లో పకడ్బందీగా అమలు చేసిన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా కు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇంట్లో ఎలక్షన్స్ ఫ్లైయింగ్ స్క్వాడ్ దాడులు



సిరిసిల్ల టౌన్: మే 13(ప్రజా జ్యోతి) సిరిసిల్ల పట్టణం లో 16వ వార్డు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ గుడ్ల శ్రీనివాస్ ఇంట్లో ఎలక్షన్ ఫ్లైయింగ్ స్కాడ్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 25 వేల రూపాయలు గల మద్యాన్ని సీజ్ చేసి, కౌన్సిలర్ శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కౌన్సిలర్ పై ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా కేసు నమోదు అయినట్లు సమాచారం. అంతేకాకుండా ఆయా పార్టీలకు సంబంధించిన నాయకులు, ప్రజాప్రతినిధుల ఇంట్లో ఎన్నికల అధికారులు దాడులు నిర్వహించారు.సిరిసిల్ల నియోజకవర్గం లో కొన్ని పార్టీలు తెల్లవారుజామున డబ్బులు మద్యం పంపిణీ చేశారని ఆరోపణలు ఉన్నాయి.

## ఓటు హక్కు వినియోగించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, పలువురు నాయకులు



మెట్ పల్లి ప్రతినిధి మే 13 ( ప్రజా జ్యోతి) : మెట్‌పల్లి పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం ఉదయం కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత తో పాటు దివంగత నేత మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు తనయుడు కొమిరెడ్డి కపిల్ తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి లండన్ నుంచి ప్రత్యేకంగా బయలుదేరి వచ్చి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.





# పోలింగ్ కేంద్రం సందర్శన



జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మే 13: పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం 023–రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 56 నెం. పోలింగ్ కేంద్రం (దీప్తి మహిళ సమితి భవనం, మేడిపల్లి ఎన్టీపీసీ) ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ సందర్శించి, ఓటరు లిస్ట్ వివరాలు మౌలిక వసతులు ఏర్పాటు గురించి సంబంధిత బి.ఎల్. ఓ., ఆశా వర్కర్ లను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఇట్టి సందర్శనలో 8వ సెక్టార్ అధికారి, తదితరులు హాజరైనారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న వొడితల ప్రణవ్



హుజురాబాద్, మే13( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామంలో వారి ఓటు హక్కును కుటుంబ సభ్యుల తో కలిసి వినియోగించుకున్నారు..ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ వేసవి కాలం అధికంగా ఉండడం వలన ఓటర్లు తొందరగా పోలింగ్ బూత్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని,కొత్తగా వచ్చిన ఓటర్లు తమ ఓటును భాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు.దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నిక కాబట్టి ప్రతి ఒక్కరూ తనవంతు బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అధిక మెజార్టీ తో గెలుస్తున్నారని అన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా జెంట్ కలెక్టర్ శ్యామ్ లాల్ ప్రసాద్



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 13 కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్లాల్ ప్రసాద్ ఆదివారం రోజున పరిశీలించారు ఈయన వెంట పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య తహసిల్దార్ జాహీద్ పాషా ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి ఆర్ ఐ ఉదయశ్రీ గోనె రాజేంద్రప్రసాద్ రాజు రాజయ్య స్వామి తదితరులు ఉన్నారు.